# గొలుసు కథ -12 థ్రిల్

ప్రణవి

శర్మ, రామకృష్ణ, వెంకోజీలు నిర్దోషులని గ్రహించి కేసులు రద్దుచేశారు పోలీసు శాఖవారు. వారి క్షమాపణలు అర్థించి మరీ విడిచిపెట్టారు.

అందరికీ కాస్త ప్రాణం తెరిపినపడ్డది. యేనాటి శాపమో, పాపమో తమని యున్న కష్టాల పాల్జేసిందని భావించారు.

అదే సమయంలో శర్మకి ఆఫీసులో బిల్డింగ్ అడ్వాన్సు శాంక్షన్ అయ్యింది. సంతోషంగా మంచి ముహూర్తం పెట్టించి, మాస్టారి చేత శంఖుస్థాపనకు యేర్పాట్లు చేశాడు తాను కొన్న స్థలంలో.

భాస్కర్‌ని తప్ప, మిగతా యిద్దరు మిత్రులను ఆహ్వానించాడు.

అనుకున్న టైముకి అంతా వచ్చారు. మాస్టారు శంఖుస్థాపన చెయ్యబోయారు. సరిగ్గా ఆ సమయానికే వో కారు వచ్చి అక్కడే ఆగింది. బిల బిలా కర్రలూ, కత్తులు పట్టుకొని ఆరుగురు వ్యక్తులు దిగారు.

"ఎవ్రరా మీరు? మా స్థలంలో శంఖుస్థాపన చేస్తున్నారు" అడిగారు.

శర్మ అది తన స్థలమని దస్తావేజులు చూపాడు.

అది తమదని, వాలుగేళ్ళక్రితమే తాము కొన్నామని వారు దస్తావేజులు చూపారు!

మతిపోయిన శర్మకి కళ్ళనీళ్ళు తిరిగాయి. మాస్టారు ధైర్యంచెప్పి, యీ సమస్యని పరిష్కరించి మునీర్ దగ్గరనుండి నీ డబ్బు నీకు యిప్పిస్తానన్నారు.

ఆ వచ్చిన వారు అదే స్థలంలో అదే సమయంలో తమ పేరున శంఖుస్థాపన చేసిపెట్టమని, ఆ ఖర్చులన్నీ తామ భరిస్తామని అన్నారు.

తెచ్చిన వస్తువులు వృధాగా తీసుకెళ్ళేబదులు వారు కోరినట్టు చెయ్యడమే మంచిదని మిగతా మంచిచెడ్డలు చూడాలన్నా వారు అంగీకరించనందున ఉన్నపళంగా శంఖుస్థాపనకు సిద్ధపడ్డారు రామయ్యమాస్టారు.

"ఆగండీ! ఆగండీ!" దూరాన్నించి అరుపులు విన పడ్డాయి. అంతా అటుకేసి చూశారు.

అర్ధంతరంగా రిటైరైన ఒక రాష్ట్ర ప్రభుత్వోద్యోగి దస్తావేజులు పట్టుకుని శవంలా వస్తున్నాడు.

"ఇది నా స్థలం! నేను కొన్నాను, నా కూతురు కివ్వాలని! ప్రభుత్వం నన్ను నాశనం చేసింది! మీరు కూడా యిక్కడ నా సమాధి కడుతున్నారా? ఒద్దు! ఒద్దు బాబూ! మమ్మల్ని నాశనం చెయ్యకండి!" యేడుస్తూ ఆ స్థలంలో కూలబడ్డాడు.

అతని చేతిలోని కాయితాలు తీసి చూస్తే, పది సంవత్సరాల క్రితం అతనికి ఆ స్థలం అమ్మి రిజిస్టరు చేయబడి వుంది!

అందరి తలలు తిరిగిపోయాయి.

"యెంత ధైర్యం? ఒక్క స్థలాన్ని ముగ్గురికి అమ్మాడు ఆ మాయదారి వెధవ! వాడంతు తేల్చారి పదండి!" శర్మ విజృంభించాడు. మిగతావారు అతనిని అనుసరించారు.

> **ఒక్కమాట:**
>
> ఇది 'కేవలం కల్పితం' అని చెప్పలేను. ఎందుకంటే యీ గొలుసుకథలోని చాలా సంఘటనలు ప్రపంచంలో యెప్పుడో, యెక్కడో జరిగినవే. ఇక మిగిలినవి కల్పితాలు!
>
> ఈ రచన చదువరులకు ఉత్సాహాన్ని ఉల్లాసాన్ని మాత్రమే యిస్తుందనుకోను! కొందరి మనసుల్లో ఉత్తేజాన్ని కూడా కల్గించవచ్చు! తత్ఫలితంగా, యెవరైనా కొత్త ప్రయోగాలకి పాల్పడవచ్చు! నిజజీవితంలో అలాంటి ప్రయోగాలు హానికరం!
>
> అందువల్ల పాఠకులు అప్రమత్తులై, సాటి వారిని కూడా హెచ్చరించడం సముచితం!!
>
> దీనిలో వాడిన పేర్లు, స్థలాలు కేవలం కల్పితం! యెవ్వరినీ ఉద్దేశించి రాయలేదు!
>
> —ప్రణవి

"ఈ హైద్రాబాద్‌లో స్థలాలు కొంటే యిదే గొడవ! యెవరికి యెంతమంది పెళ్ళాలో తెలీదు! యే స్థలానికి యెంతమంది ఓనర్లో తెలీదు!" వెంకోజీ గొణిగాడు.

"రిజిస్ట్రారాఫీసులో రెవిన్యూ వచ్చిందే చాలని రిజిస్టరు చేస్తారే తప్ప, దానికి అసలైన ఓనరు యెవరో కూడా పరిశీలించరు! ఈ పనికిమాలిన, గుడ్డి విధానం పోనంతవరకూ మోసగాళ్ళకు రిజిస్ట్రారాఫీసు సపోర్టు వున్నట్టేననిపిస్తుంది!" రామకృష్ణ అన్నాడు.

"అలా అనకు రామూ! యే డిపార్టుమెంటూ మోసగాళ్ళను ప్రోత్సహించదు. వెనకేసుకు రాదు. కాకపోతే కొన్ని కొన్ని పద్ధతులు లోపభూయిష్టంగా వున్నాయి.అవన్నీ కూడా త్వరలోనే సరిచేయబడతాయని ఆశిద్దాం!" మాస్టారన్నారు.

అంతా యేకంగా ఇన్‌స్పెక్టర్ జనరల్‌గారి ఆఫీసుకు సాగారు.

'ష్టరుగు' చెప్పిన బాసు పేరు విని ఐ.జి. షాక్ తిన్నాడు.

"ఏవంటున్నావురా నువ్వు?" బిగ్గరగా అరిచాడు.

"అవును సార్? మా బాస్ మారుతీరావుగారే! నాతో స్నేహంచేసి, నాకు డ్రింక్స్ యిప్పించి జీవితంలో థ్రిల్స్ కావాలంటూ తాను ప్లాను ఆలోచించి నా చేత అమలు జరిపించడం ఆయనకు సరదా! ఆ డబ్బుని జల్సాగా ఖర్చు పెట్టేస్తారు.నాక్కూడా అలా చెయ్యడం సరదాగావున్నా,అదంతా వృధా అని యిప్పుడనిపిస్తూంది! అందుకే మీకు నిజం చెప్పాను" ష్టరుగు అన్నాడు.

"కలెక్టరుగారింట్లో యెలా దోచుకున్నారు?" భాస్కరడిగాడు.

"నన్ను బీరువాలో కూర్చోబెట్టి తాళాన్ని ఫ్రీజ్ చేశాడు. బీరువా యింట్లో దింపి యిల్లుగలవారిని బయటికి తీసుకువెళుతున్నట్టు నాకు బీరువామీద రెండు దెబ్బలు వేసి సిగ్నలిచ్చాడు. వెళ్ళిన రెండు నిమిషాలకి లోనుండి నేను తాళాన్ని రిలీజ్‌చేసి బయటికి వచ్చాను. నా దగ్గరున్న మాస్టర్ కీబంచ్‌తో అన్ని బీరువాలు తెరిచి వస్తువులు కాజేసి మళ్ళీ బీరువాలన్నీ లాక్‌చేసి దొడ్డిదారిన బయటపడ్డాను. ఇవన్నీ మారుతీ రావుగారి ప్లానులే."

ఆ మాటలు విని ఐ.జి. భాస్కర్ కళ్ళలోకి

చూచారు. అతను తప్పు చేసినవాడిలా తలవంచు కున్నాడు.

అంతలో శర్మ బృందం అక్కడికి వచ్చింది.

మాస్టార్ని, తదితరులని చూచి మరోసారి తలవంచు కొని, వెంటనే ముందుకొచ్చి మాస్టారి పాదాలు తాకి 'క్షమించ'మన్నాడు భాస్కర్.

వారు వచ్చిన పని చెప్ప యిలా స్థలాన్ని ముమ్మార్లు



మ్ముంది మరెవరోకాదని, స్వయానా ఐ.జి.గారి బావ మరిది మారుతీరావన్నారు.

అది విని మరింత కృంగిపోయారు ఐ.జి. యెలాగైనా తమడబ్బు తమకు తిరిగి యిప్పిస్తామని, వారి వద్దనుండి ఒక కంప్లయింటు తీసుకొని పంపారు. రెండొందలెకరాల ఆసామి స్వయానా ఐ.జి.కి బావ'మరిది' అయిన మారుతీరావు కోర్టు బోనులో నిల్చున్నాడు.

"నేను ఐ.ఎ.యస్. చదివాను! ఐ.జి.కావలసిన వాడిని. కానీ యేమీ కాలేకపోయాను. నా బుర్ర వేడెక్కింది. నాకు థ్రిల్స్ కావాలనిపించింది. అందుకే 'స్టరుగు'ని శిష్యుడిగా చేసుకున్నాను. అతనికి 'స్టరుగు' అని పేరుపెట్టింది కూడా నేనే! దాని భావం అతనికి తెలీదు. 'స్టరుగు' అంటే 'దుష్టపురుగు' అని అర్థం. అతనిని డ్రగ్ అడిక్ట్‌చేసి నా చెప్పుచేతల్లో వుంచుకున్నాను. కానీ, నేను చేసిన గొప్ప దొంగతనాల ప్లాను సమర్థవంతంగా నిర్వహించాడు 'స్టరుగు.' "

"నాకు డబ్బుతో పన్లేదు! అందుకే వాటిని కమీషనర్‌కి, అనాథశరణాలయాలకి, పాలస్తీనా గొరిల్లాలకి, సిలోను తమిళ స్వాతంత్ర్య వీరులకి పంపాను."

"ఇళ్ళస్థలాల అమ్మకం... అది కూడా సరదానే! ఒకే స్థలాన్ని మన ప్రభుత్వ యంత్రాంగం యెన్నిసార్లు యెంతమందికి అమ్మనిస్తుందో చూడాలని సరదా" చాలా సరదాగా చెప్పాడు మారుతీరావు!

"నాకు జైలు జీవితం యెలా వుంటుందో చూడాలని కూడా ఒక సరదా వుంది! కనుక, అది యిప్పుడు తీర్చుకుంటాను! ఇదే సందర్భంలో మరొక మనవి కూడా వుంది! తండ్రిగానీ, తమ్ముడుగానీ, అన్నగానీ, బావగానీ, మామగానీ, మంచి ఫ్రెండుగానీ, పోలీసైతే మాత్రం దగ్గరకు రానివ్వకండి! యెందుకంటే వారికి 'కీర్తి' దాహం యెక్కువ! దానిముందు సమస్త ప్రపంచం బలాదూర్!" అని ముగించాడు.

కోర్టువారు విధించిన శిక్షమేరకు మారుతీరావును కటకటాల వెనుకకు పంపారు.

రామకృష్ణ, వెంకోజీ,శర్మలుకూడా అతను చెప్పింది నిజమేనన్నట్లు వారి అనుభవాన్నించి అంగీకరించక తప్ప లేదు.

రివర్షన్ ఆర్డర్లు అందుకొని,అసిస్టెంట్ కమీషనర్ అయిన భాస్కర్ మిత్రుల చేతులుపట్టుకొని క్షమాపణలు కోరాడు.

"తెలివిగలవాడినన్న గర్వం తొలగిపోయింది! మీవంటి తెలివిగల స్నేహితుల మధ్య అన్యోన్యంగా మెలిగే అవకాశం నాకిప్పించండి! మీ అందరి సహకారంతో నాకు పోయిన ప్రతిష్టని, తిరిగి యిప్పించండి! నన్ను మీలో ఒకడిగా ఆదరించండి!"దీనంగా అర్థించాడు.


"అవేం మాటల్రా భాస్కర్! ఇంకెప్పుడూ అలా అనకు, యెప్పుడూ మనమంతా ఒక్కటే! అన్నట్టు... యీసారి మనందరికీ మాస్టారు విందు భోజనాలు పెడతారు! ఒకె?" రామకృష్ణ అన్నాడు.

"మరి మనం మాస్టారికి చెప్పలేదుగా?" శర్మ సందేహం!

"యేం పర్వాలేదు! సడన్‌గా వెళ్ళి కూచోడమే!" వెంకోజీ తీర్పు!

అంతా గలగలా నవ్వుకున్నారు.

(సమాప్తం)



**అంకితం!**

గడ్డు సమస్యలని సైతం,
గడ్డి పోచలంత తేలిగ్గా
పరిష్కరించగలుగుతున్న
నవతరపు మన యువనేత
ప్రియతమ ప్రధాని
శ్రీ రాజీవ్ గాంధికి
అభినందనలతో

ప్రణవి